పంట రక్షణకు పాట్లు..

- ఏటా అడవి జంతువులతో నష్టపోతున్న రైతులు
- గుట్ట ప్రాంతం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని వేడుకోలు
- పట్టించుకోని అటవీ అధికారులు
- గుడిసె వేసుకొని కాపలా ఉంటున్న వైనం


ఝరి(బి)లో చేను వద్ద కాపలా ఉంటున్న వృద్ధుడు


తానూరు మండలం ఎల్వి శివారులో పత్తి చేనును ధ్వంసం చేస్తూ వెళ్తున్న అడవిపందుల గుంపు

తానూరు: ఆరుగాలం కష్టించి పని చేస్తున్న రైతన్నకు విత్తనం పెట్టినప్పటి నుంచి పంట చేతికొచ్చే వరకు కష్టాలే ఎదురవుతున్నాయి. ఓ పక్క చీడపీడలు, భారీవర్షాలతో నష్టపోతుంటే.. మరోపక్క అటవీ జంతువుల బారి నుంచి పంటలను కాపాడుకునేందుకు నానావస్థలు పడుతున్నారు. జిల్లాలో గుట్టప్రాంతం సమీపంలో సాగు చేసిన సోయా, పత్తి, కంది, పెసర, జొన్న పంటల్లో అడవి జంతువులు తిరుగుతూ ధ్వంసం చేస్తున్నాయి.

జంతువులతో నష్టపోతున్న ప్రాంతాలివే..

గుట్ట ప్రాంతంలో సాగు చేసిన పంటలపై అటవీ జంతువుల కారణంగా నష్టం ఎక్కువగా ఉంటుంది. తానూరు మండలంలోని మహలింగి, బెల్‌తరోడా, బెంబర, వడ్‌గాం, కల్యాణి, కుప్టి, హిప్నెల్లి, ఎల్వి, కొలూరు, మసల్గా, ఉమ్రి(కే), ఝరి(బి), వడ్ ఝరి(బి).. కుంటాల మండలంలోని దౌనెల్లితండా, అంబుగామ, అంబకంటి సేవాలాల్‌తండా, ముధోల్ మండలంలోని కిర్గుల్ (బి), రువ్వి, ముధోల్, కుభీర్ రంజిని, సిర్‌పెల్లి డోడర్న, శివిని, మార్లాగోండా, బెల్‌గాం, బాసర మండలంలోని గ్రామాల్లో గుట్ట ప్రాంతం సమీపంలో పంటల్లో జింకలు, నెమళ్లు, అడవి పందులు, మానుబోతులు తిరుగుతూ మొక్కలను వేర్ల నుంచి పీకి ధ్వంసం చేస్తున్నాయి.

భైంసా డివిజన్ పరిధిలో..

భైంసా డివిజన్ పరిధిలో వానాకాలంలో పత్తి 90,750 ఎకరాల్లో, సోయా 87,330 ఎకరాల్లో కంది 6,327 ఎకరాల్లో, పెసర 255 ఎకరాల్లో మినుము 400 ఎకరాల్లో, జొన్న 600 ఎకరాల్లో సాగు చేసినట్లు వ్యవసాయాధికారులు తెలిపారు.

రక్షణపై అవగాహన కల్పించాలి..

రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు చేన్ల వద్ద తాత్కాలిక గుడిసె వేసుకొని కాపలా ఉంటున్నారు. అటవీ జంతువుల కారణంగా నష్టపోయిన తమ పంటలకు అటవీ అధికారులు పరిహారం అందించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఆయా గ్రామాల రైతులు వేడుకుంటున్నారు. గుట్ట ప్రాంతం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరినా అటవీ, వ్యవసాయశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. 75శాతం సబ్సిడీపై సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

గతేడాది అందని పరిహారం..

గతేడాది అటవీ జంతువులతో పంట నష్టం జరిగిన రైతుల వివరాలను అటవీశాఖ అధికారులు సేకరించారు.. కానీ ఇప్పటికీ పరిహారం అందించలేని పలువురు రైతులు పేర్కొంటున్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేస్తే అటవీ జంతువుల కారణంగా కనీసం పెట్టుబడులు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోజంతా చేన్ల వద్దే..



జంతువుల నుంచి పంటలను కాపాడుకునేందుకు రోజంతా చేన్ల వద్దే ఉంటున్నాం. రాత్రిని ద్రపోవడం లేదు. గుంపులుగుంపులుగా మా నుబోతులు, అడవి పందులు వచ్చి పంటలను నా శనం చేస్తున్నాయి. అధికారులు స్పందించి మా గోస తీర్చాలి.

– భీంరావ్, ఝరి(బి)

పట్టించుకోవడం లేదు



అడవి పందులు, జింకల కారణంగా రైతులు తమ పంటలను నష్టపోతున్నారు. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. నష్టపోయిన వారికి ప రి హారం అందేలా అటవీ అధికారులు చర్యలు తీసుకోవాలి.

– రాథోడ్ సిద్ధిబాబు, ఝరి(బి)తండా

పరిహారం అందేలా చూస్తాం

పంట నష్టపోయిన రైతులు సమీపంలోని అటవీశాఖ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలి. క్షేత్రస్థాయిలో పంట పరిశీలించి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చూస్తాం. సబ్సిడీపై ఫెన్సింగ్ పంపిణీ చేసే విషయమై ఉన్నతాధికారులతో మాట్లాడుతాం.

– నందయ్య, అటవీ సెక్షన్ అధికారి

క్లుప్తంగా

కళ్ల కలకపై వైద్యశిబిరం


విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యుడు అవినాశ్

కుభీర్: మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. కళ్లకలక బారిన పడిన విద్యార్థులను పరీక్షించి.. మందులు అందించారు. వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి నులిపురుగు నివారణ మాత్రలను అందజేశారు. వైద్యులు అవినాశ్, వసుంధర, ప్రధానోపాధ్యాయుడు ఆత్మారాం, ఏఎన్‌ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ట్రాక్టర్లను సీజ్ చేస్తాం

కడెం: బీటీ రోడ్లపై కేజీవీల్స్‌తో కూడిన ట్రాక్టర్లు పట్టుబడితే వాహనం సీజ్ చేసి యా జమానిపై కేసు నమోదు చేస్తామని ఎస్సై కొనస రాజు ఓ ప్రకటనలో తెలిపారు. రోడ్డు దెబ్బతినకుండా ట్రాలీ, లేదా రబ్బర్ తొడుగులను కేజీవీల్స్‌కు అమర్చుకోవాలని సూచించారు. ఈ విషయమై గ్రామాల్లో ప్రజాప్రతినిధులు దండోరా వేయించాలన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

భైంసా: భైంసా పట్టణంలోని ఫీడర్–1, ఫీడర్–2 మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మోహన్ తెలిపారు. శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్మల్‌రోడ్డు ఏరియా, బస్టాండ్ ఏరియా, రాంనగర్, నర్సింహనగర్, వినాయక్‌నగర్, రాహుల్‌నగర్, రాజీవ్‌నగర్, మదీనాకాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న సీఐ పురుషోత్తం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని వశిష్ఠ ఇంపల్స్ ఈ–టెక్నో పాఠశాలలో శుక్రవారం సైబర్ నేరాలపై పట్టణ సీఐ పురుషోత్తం అవగాహన కల్పించారు. విద్యార్థులు ఫోన్‌కు వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. అపరిచితుల నుంచి కాల్స్ వస్తే తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై సుమలత, పాఠశాల చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ దేవిదాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆవుకు అంత్యక్రియలు

కుంటాల: మండలంలోని పాత వెంకూర్ గ్రామంలో ఆడెపు రాజుకు చెందిన ఆవు గురువారం రాత్రి మృతి చెందింది. దీంతో శుక్రవారం ఆవుకు సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్ డీలర్ల కార్యవర్గం


కార్యవర్గాన్ని సన్మానిస్తున్న శ్యాంసుందర్

లోకేశ్వరం: మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం లోకేశ్వరం ఫర్టిలైజర్ డీలర్ల సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా సోమ సుధీర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా జి.నారాయణ, కోశాధికారిగా గన్ను వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అనిల్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, గంగారెడ్డి, అశోక్, సాయన్నను ఎన్నుకున్నారు. అనంతరం కార్యవర్గాన్ని జెడ్పీ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ సన్మానించారు. బీఆర్‌ఎస్ నాయకులు కపిల్, దిగంబర్, పోతన్న, రత్నాకర్‌రావు, భోజన్న ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి


కార్మికులతో భోజనం చేస్తున్న రామారావు

ముధోల్: పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పవార్ రామారావుపటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం పంచాయతీ కార్మికులతో కలిసి భోజనం చేశాడు. కార్యక్రమంలో రమేశ్, పోతన్న, శ్రీనివాస్, సతీష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చక్రధర్‌పటేల్, మహిపాల్‌రెడ్డి, శివరాం, సాయి గడ్డం, అనిల్, గంగాప్రసాద్ తదితరులు ఉన్నారు.

ప్రజలను ఆదుకోండి

ఖానాపూర్: భారీ వర్షాలతో నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని బీజేపీ నాయకులు, పెంబి జెడ్పీటీసీ జానుబాయి అన్నారు. శుక్రవారం మండలంలోని బావాపూర్(ఆర్) గ్రామంలో పర్యటించారు. మనోహర్, పవన్, సంతోశ్, వినిత్, నిఖిల్, సాగర్ తదితరులున్నారు.

'ఓర్వలేకనే కక్ష సాధింపు'

ఖానాపూర్: భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీకి వచ్చిన ప్రజాదరణను ఓర్వలేకనే కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతుందని ఏఐసీసీ రీసెర్చ్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ వినోద్ నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలో మాట్లాడారు. సమావేశంలో రాజన్న, శ్రీను, షారుఖాన్, సలీం మహ్మద్ తదితరులున్నారు.

నిత్యాన్నదాన సత్రానికి విరాళం

ఖానాపూర్: బాసర సరస్వతి అమ్మవారి సన్నిధిలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన సత్రానికి ఖానాపూర్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో రూ.51 వేలను విరాళంగా అందజేశారు. శుక్రవారం పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలోని సంఘ భవనంలో విరాళం అందజేశారు. సమావేశంలో సంఘం అధ్యక్షులు పాదం రాజన్న, ప్రధాన కార్యదర్శి గాడ్పు రాజేశ్వర్, గౌరవ అధ్యక్షుడు తోట సత్యం, సంతోశ్, లక్ష్మణ్, గంగనర్సయ్య, నాగేశ్ తదితరులున్నారు.

చెక్కులు పంపిణీ

లోకేశ్వరం: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నగర్‌కు చెందిన షేక్ సమీరాకు రూ. 30వేలు, షేక్‌లాల్‌ఖాన్‌కు రూ.60 వేల విలువైన చెక్కులను జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, ఎల్లన్న, పోతన్న, సుదర్శన్‌రెడ్డి, గంగారావు పాల్గొన్నారు.

గ్రామాల్లో సర్వేక్షణ్ బృందం పర్యటన

నర్సాపూర్(జి): మండలంలోని నర్సాపూర్(జి), గొల్లమాడ గ్రామాల్లో శుక్రవారం కేంద్ర స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం సభ్యులు శ్రీకాంత్, నవీన్, రాకేశ్ పర్యటించారు. మరుగుదొడ్ల వినియోగం, ఇంకుడుగుంతలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గొల్లమాడ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, ప్రభుత్వ పాఠశాలలు, మజీద్, సెగ్రిగేషన్ షెడ్లలో తడి, పొడి చెత్త వేరు చేసే విధానం, పరిసరాల పరిశుభ్రత పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాంరెడ్డి, చెన్న మహేశ్, ఎంపీడీవో వనజ, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, ఏపీఓ సుగుణ, కార్యదర్శులు వీణరెడ్డి, నరేశ్‌కుమార్, టీఏ రవీందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తొండాలలో..


నర్సాపూర్(జి)లో సభ్యులతో అధికారులు

తానూరు: మండలంలోని తొండాల గ్రామంలో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం సభ్యులు ప్రశాంత్ పర్యటించి పలు అభివృద్ధి పనుల వివరాలు నమోదు చేసుకున్నారు. సర్పంచ్ పోచన్‌బాయి, డీఎల్‌పీవో శివకృష్ణ, మామడ, భైంసా, తానూరు ఎంపీడీవోలు రమేశ్, గోపాలకృష్ణరెడ్డి, శ్రీనివాస్‌రావ్, ఎంపీవో మోహన్‌సింగ్, ఈజీఎస్ ఏపీవో గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


తొండాలలో ఇంకుడుగుంత వద్ద అధికారులు

యోగా సాధనతో ఆరోగ్యం

భైంసాటౌన్: నిత్య యోగా సాధనతో ఆరోగ్యకర, ప్రశాంత జీవనం సాగించవచ్చని పతంజలి యోగా సమితి ప్రాంత మహిళా ప్రభారి మంజుశ్రీ దేవి అన్నారు. భైంసాలోని నర్సింహ కల్యాణ మండపంలో మూడు రోజుల యోగా శిక్షణ శిబిరం శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయామంతో కలిగే ప్రయోజనాలు వివరించారు. తిప్పతీగ, అలోవేర, తులసి, అజవైన్, రణపాల, ఉసిరి మొక్కల విశిష్టతను వివరించి పంపిణీ చేశారు. పట్టణంతోపాటు చుట్టు పక్కల గ్రామాల మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో శోభా మంధనిజిల్లా ప్రభారి అలకనంద కర్వా, కరీంనగర్ ప్రభారి, భారత్ స్వభిమాన్ ట్రస్టు సభ్యులు గణపతి గాడేవార్, యోగా గురువు డాక్టర్ మహిపాల్, రామకృష్ణ, సాదుల కృష్ణదాస్ తదితరులున్నారు.


యోగా శిబిరంలో మహిళలు, తదితరులు

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్లు


బాసర ఆలయంలో తహసీల్దార్ పవన్‌చంద్ర పూజ

భైంసా: బాసర నూతన తహసీల్దార్‌గా పవన్‌చంద్ర శుక్రవారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు.

లోకేశ్వరం తహసీల్దార్‌గా మోతీరాం



లోకేశ్వరం: మండల తహసీల్దార్‌గా మోతీరాం బాధ్యతలు స్వీకరించారు. మోతీరాం గతంలో నా ర్నూర్ తహసీల్దార్‌గా పనిచేయగా.. ఇక్కడి తహసీల్దార్ సరిత దిలావర్‌పూర్‌కు బదిలీపై వెళ్లారు. డీటీ షబ్బీర్, ఆర్‌ఐ బాలకిషన్, సిబ్బంది వారికి స్వాగతం పలికారు.

లక్ష్మణచాంద తహసీల్దార్‌గా శ్రీలత



లక్ష్మణచాంద: మండల తహసీ ల్దార్‌గా శ్రీలత కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్క డ తహసీల్దార్‌గా పని చేసిన కవి తారెడ్డి బదిలీపై ఆదిలాబాద్ జిల్లా వెళ్లారు. డీటీ గంగాధర్, ఆర్‌ఐ దేవిక, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.

ఖానాపూర్ తహసీల్దార్‌గా పరిమల్ బౌమిక్



ఖానాపూర్: ఖానాపూర్ తహసీల్దార్‌గా పరిమల్ బౌమిక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన తహసీల్దార్‌కు సిబ్బంది ఘనస్వాగతం పలికారు. అనంతరం సిబ్బందితో సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

తానూరు తహసీల్దార్‌గా రవి



తానూరు: తానూరు తహసీల్దార్‌గా బిజిలి రవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ వెంకటరమణ బదిలీపై నిజామాబాద్‌కు వెళ్లారు. నిజామాబాద్ జిల్లా ముప్కాల్ తహసీల్దార్‌గా పని చేస్తున్న రవి తానూరు తహసీల్దార్‌గా వచ్చారు. కార్యాలయ సిబ్బంది అతని శాలువాతో సత్కరించారు.

మామడ తహసీల్దార్‌గా సర్ఫరాజ్ నవాజ్



మామడ: మండల తహసీల్దార్‌గా సర్ఫరాజ్ నవాజ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన ఆరిఫా సుల్తానా మావల మండల తహసీల్దార్‌గా వెళ్లారు. బేల మండల తహసీల్దార్‌గా పని చేసిన సర్ఫరాజ్ నవాజ్ బదిలీపై మామడకు వచ్చారు. కార్యాలయ సిబ్బంది నూతన తహసీల్దార్‌కు స్వాగతం పలికారు.

సంక్షిప్త వార్తలు

ఈవీఎంల వినియోగంపై అవగాహన

కుంటాల: మండలంలోని ఓలాలో శుక్రవారం ఈవీఎంల వినియోగంపై అధికారులు అవగాహన కల్పించారు. ఎన్నికల్లో బాధ్యతగా ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు. సర్పంచ్ కనీష్‌ఫాతిమా, ఏఎస్‌వో సాయన్న, శ్యాంనాయక్, సాయన్న, రాజు తదితరులున్నారు.

లావాదేవీలు పరిశీలన

కుంటాల: మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో శుక్రవారం పుస్తకాలను పరిశీలించారు. గత ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన లావాదేవీలపై చర్చించారు. డీపీఎంలు రాజేశ్వర్, విజయలక్ష్మి, ఏపీఎంలు భోజన్న, అర్జాబాయి, సోషల్ ఆడిటర్ పోశెట్టి, సీఎస్‌టీ మేనేజర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణీ

కుంటాల: మండలంలోని సూర్యాపూర్ ప్రాథమిక పాఠశాలలో మాజీ ఎంపీటీసీ పెద్దింటి పోశెట్టి కుమారుడు విశాల్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. హెచ్‌ఎం గంగాధర్, ఉపాధ్యాయుడు వివేకానంద్, బక్కి మహేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఏఎస్సైలు

కుంటాల: మొక్కలు నాటి సంరక్షించాలని ఏఎస్సైలు రాందాస్, దేవ్‌రావు సూచించారు. శుక్రవారం మండలంలోని ఓలాలో ప్రజాప్రతినిధులతో కలిసి పోలీసులు మొక్కలు నాటారు. సర్పంచ్ కనీష్‌ఫాతిమా, సిబ్బంది సవిత, దత్తు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

కుంటాల: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని వెంకూర్ రోడ్డు దెబ్బతింది. దీంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వీడీసీ సభ్యులు నిధులు వెచ్చించి కొత్తవెంకూర్ నుంచి పాత వెంకూర్ వరకు రోడ్డుకు పొక్లెయిన్ సాయంతో మరమ్మతులు చేపట్టారు.

నిల్వ నీటిని పారబోయండి

కుంటాల: దోమలు వ్యాప్తి చెందకుండా నిల్వ నీటిని పారబోయాలని అధికారులు పేర్కొన్నారు. మండలంలోని ఓలా తండాలో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. సర్పంచ్ కనీష్‌ఫాతిమా, పంచాయతీ కార్యదర్శి యోగేష్, ఏఎస్‌ఎం సుజాత పాల్గొన్నారు.

వర్క్‌బుక్స్ పంపిణీ

కుంటాల: మండలంలోని ఓలా ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం అందించిన వర్క్ బుక్స్‌ను సర్పంచ్ కనీష్ ఫాతిమా విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్‌ఎం సాజిద్‌మీరాజ్, ఎస్‌ఎంసీ చైర్మన్లు నజీర్, యూనిస్ ఉన్నారు.

కాలనీవాసులు అప్రమత్తంగా ఉండండి

ఖానాపూర్: పట్టణంలోని డబుల్ బెడ్ రూం ఇళ్లు అటవీ ప్రాంతం సమీపంలో ఉన్నందున కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలని ఖానాపూర్ సీఐ డి.మోహన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాలనీవాసులకు పోలీసు, మున్సిపల్, అటవీ, ఆర్ అండ్‌బీ శాఖల అధికారులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇళ్ల ప్రాంతంలో ఎవరూ ఆక్రమణలు చేయవద్దని హెచ్చరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై ఆర్.శంకర్, ఎఫ్ఆర్‌వో వినాయక్, మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, అర్‌అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు.


కాలనీవాసులతో మాట్లాడుతున్న సీఐ మోహన్

'ఎమ్మెల్యే పనితీరుకే మేం వ్యతిరేకం'

కుంటాల: ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిపై వ్యతిరేకం లేదని.. ఆయన పనితీరునే తాము వ్యతిరేకిస్తున్నామని బీఆర్‌ఎస్ అసమ్మతి నేతలు పేర్కొన్నారు. శుక్రవారం కుంటాలలో విలేకరుల సమావేశంలో జీ.వీ రమణారావు మాట్లాడారు. దివంగత గడ్డెన్న కుమారుడిగా విఠల్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. ఆయన నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. గడ్డెన్న ప్రాజెక్టు ముంపు బాధితులను ఆదుకోవడంలో విఫలం అయ్యారన్నారు. అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇచ్చినా.. వారి గెలుపునకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. సాప్లీ రమేశ్, సోలంకి భీంరావు, మగ్గిడి దిగంబర్, పండిత్‌రావుపటేల్, రవీందర్ రావు, దోనిగామ గంగాధర్, నరేందర్, రాజు, రమేశ్, కాంతారావు, గజేందర్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

భైంసాటౌన్: రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించడంతో పట్టణంలోని ఏఎంసీ కార్యాలయంలో బీఆర్‌ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రాజేశ్‌బాబు, సుదర్శన్, రైతులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని పుస్పూర్ రైతువేదికలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ప్రశాంత్, సాయారెడ్డి, భోజారెడ్డి, సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు భూమారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లస్మన్న, సర్పంచ్ రాజన్న, ఈశ్వర్, గణేశ్‌పటేల్, ముత్యంరెడ్డి, రాంకుమార్ పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలో శుక్రవారం సీఎం కేసీఆర్, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రైతుబంధు సమితి మండల కన్వీనర్ గోపిడి గంగారెడ్డి, జెడ్పీటీసీ చిన్న రామయ్య, సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ మల్లేశ్, రాజేశ్వర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


కుంటాలలో అభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

కుంటాల: మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తాత్రి, రైతుబంధు సమితి కన్వీనర్ శంకర్‌గౌడ్, జెడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, సింగిల్‌విండో చైర్మన్ గజ్జారాం, సర్పంచ్, మల్లేష్, ఎంపీటీసీ మధుకర్, సత్యం గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

కడెం: మండలంలోని మాసాయిపేట్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్ రాముగౌడ్, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

'చలో హైదరాబాద్'కు తరలిరండి

కడెం: సీపీఎస్ రద్దు చేసి, పాత పింఛన్‌ను పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 12న హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమానికి సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగులు తరలిరావాలని టీఎస్ సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం కడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ శిక్షణకు హాజరై మాట్లాడారు. రవీందర్, సుదర్శన్, వినోద్‌కుమార్, దామోదర్ తదితరులున్నారు.

ఖానాపూర్: పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలనే డిమాండ్‌తో ఈనెల12న చతలపెట్టిన చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని టీఎస్‌సీపీఎస్,ఈయూ జిల్లా అధ్యక్షులు కృష్ణారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ సమావేశంలో మాట్లాడారు. ఎంఈవో మధుసూదన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, రాజన్న ఉన్నారు.

కుంటాల: గణితంలో చతుర్విధ ప్రక్రియ సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల నోడల్ అధికారి గజపెల్లి నర్సయ్య సూచించారు. శుక్రవారం కుంటాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధనలో భాగంగా గణిత బోధకులకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో మాట్లాడారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ జగదీశ్వర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.


కడెం పాఠశాలలో ఉపాధ్యాయుల మానవహారం

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నర్సాపూర్ (జి), దిలావర్‌పూర్ మండలాల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు 'తొలిమెట్టు'శిక్షణ నిర్వహించినట్లు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు, కోర్స్ డైరెక్టర్ కిషన్‌రావు, సహ డైరెక్టర్ లక్ష్మణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్పీలు బొశెట్టి శ్వేత, వినోద్ రాజ్, ఫణింధర్, నగేశ్ పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం

నర్సాపూర్(జి): తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ సీడీపీఓ నాగమణి అన్నారు. నర్సాపూర్(జి) అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ ర జనీదేవి, ఏఎన్‌ఎం సౌందర్య, అంగన్‌వాడీ టీచర్ గంగామణి, అరుణ, సునీత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని తిమ్మాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఏఎన్‌ఎం సుజాత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని 12వ వార్డులోని సుభాశ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కౌన్సిలర్ ఫాజియాబేగం, సిబ్బంది, కాలనీవాసులు ఉన్నారు.

'విధుల్లోంచి తొలగించడం అన్యాయం'

దస్తురాబాద్: మండల కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో రెండేళ్లుగా ఏఎన్‌ఎంగా పని చేస్తున్న తనను అన్యాయంగా విధుల నుంచి తొలగించారని మండలంలోని భూత్కూర్ పంచాయతీ పరిధిలోని గోండుగూడకు చెందిన మాడవి గిరిజ వాపోయింది. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ రెండు రోజుల కిందట తనను ప్రధానోపాధ్యాయుడు ముత్యం తొలగించి ఖానాపూర్ మండలానికి చెందిన భూక్య సుమలతను విధుల్లోకి తీసుకున్నారని తెలిపింది. అడిగితే డీటీడీవో ఆదేశాల మేరకు తొలగించినట్లు ప్రధానోపాధ్యాయుడు చెప్పారన్నారు. ఈ విషయమై డీటీడీవో అంబాజీని వివరణ కోరగా…నూతనంగా చేపట్టే నియామకాల్లో మెరిట్ లేనందున తొలగించినట్లు పేర్కొన్నారు.


సర్టిఫికెట్ చూపుతున్న బాధితురాలు

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నిర్మల్
90106 10882
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
నిర్మల్ మరియు ముథోల్ :
జి.గంగాధర్ - 7997958182
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899